ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి **10 , 2011**

పధ్నాల్గవ సమావేశము, సంపుటము **II**, నంబరు. **4**

వికృతి నామ సం. ఫాల్గుణ శు. **5**

**THURSDAY, THE 10TH MARCH, 2011**

**FOURTEENTH SESSION, VOLUME II, NO. 4**

**19 PHALGUNA, 1932 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | : | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## గురువారం, మార్చి 10, 2011

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2011, మార్చి 10వ తేది, గురు వారం**
పధ్నాల్గవ సమావేశపు పధ్నాల్గవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

*****

MR. CHAIRMAN: I have received the following two Adjournment Motions today:

1. First Adjournment Motion given notice of by Sri Dadi Veerabhadra Rao garu and others regarding the need to discuss about the in-action of the Government to resume the land allotted for Brahmani Steels and Airport at Kadapa in the light of the failure of the management to execute the projects as per MOUs and to examine the proposal to call for global tenders to establish Steel Plant and Airport after resuming the lands – is disallowed and

2. Second Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao garu and others regarding the need to discuss about the Millennium March taken up by the Telangana supporters today i.e. On 10-03-2011 – is also disallowed.

I request all of you to please come in a different form so that I will examine and take necessary action.

**(Interruptions)**

నిన్ననే ఇవ్వన్నీ చర్చించాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ( ఖమ్మం) ః అధ్యక్షా, నేను ఒక వాయిదా తీర్మానాన్ని ఇచ్చాను. ఈ రోజు హైదరాబాదుకు వచ్చే అష్ట దిక్కులకు సంబంధించిన రహదారులను బంద్ చేసి "మిలీనియమ్ మార్చ్" జరిగే దానికి అడ్డంకులు సృష్టించబడుతున్నాయి. శాంతి, భద్రతలను కాపాడటంలో మేము కూడా బాధ్యత వహిస్తాము. అదే సందర్భంలో, ప్రజల యొక్క అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చడానికి అవకాశం ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలనీ, పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టాలనే అభిప్రాయంతో తెలంగాణ ప్రాంత ప్రజలు ఈ రోజు హైదరాబాద్‌లో మిలినియం మార్చ్ చేస్తున్నారు. ఏ విధంగానయితే పరీక్షలను ప్రశాంతంగా జరిపిస్తున్నట్లే, ఈ మిలినియమ్ మార్చ్‌ను కూడా జరిపించడానికి, ప్రశాంతతను కాపాడటానికి ప్రభుత్వం తరపునుండి ప్రొవకేషన్ లేకుండా ప్రయత్నం జరగాలి. ప్రజల పరంగా వారు, చెప్పాల్సిన విషయాలను చెప్పుకోవడానికి సరైన ఏర్పాట్లు జరగాలి. ఈ అంశంపై ఏమైనా సలహాలు కావాలసి వస్తే ఇవ్వడానికి గాను చర్చించడానికి వాయిదా తీర్మానాన్ని ఇవ్వడం జరిగింది. దయచేసి అలా చేయమని కోరుతున్నాను.

MR. CHIARMAN: No discussion on this.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, బ్రాహ్మిణి స్టీల్స్ మీద వాయిదా తీర్మానాన్ని..

MR. CHAIRMAN: I disallowed also. లాస్ట్ టైం హౌస్‌లో వస్తే డిస్కస్ చేశాం. Every time డిస్కస్ చేశాం. నిన్న అర్ధగంటకు పైగా దీనిపై చర్చ జరిగింది. How long can you go on discuss the same subject?

శ్రీ చేరుపల్లి సీతారాములు(నల్గొండ ) : అధ్యక్షా, చర్చకు అవకాశం ఇస్తామని, ముఖ్యమంత్రిగారు సమాధానం చెపుతారని నిన్న తెలియజేశారు.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్టణం) : అధ్యక్షా, నిన్న చర్చ జరిగింది తప్ప, దాని మీద ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలని మేము డిమాండ్ చేస్తే, నిన్న కూడా ముఖ్యమంత్రి గారి కోసం ప్రయత్నం చేశారు. ఆరోగ్య శాఖ మంత్రి గారు కూడా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారు అక్కడ బిజీగా ఉన్నారని చెప్పడం జరిగింది. ఈ రోజైనా ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ ఛైర్మన్ : నిన్న అర్ధ గంటకు పైగా డిస్కషన్ జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, డిస్కషన్ చేసినందువల్ల ప్రయోజనం ఏముంది? ప్రభుత్వం సంతృప్తికరమైన సమాధానం ఇవ్వాలి కదా. మంత్రి గీతా రెడ్డి గారు మాట్లాడుతూ, నా ద్వారా సంతృప్తికరమైన సమాధానం రాకపోతే అప్పుడు మాట్లాడండని అన్నారు. అప్పుడే, మాకు సంతృప్తికరమైన సమాధానం రాలేదని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. దీనిపై ముఖ్యమంత్రి గారు సభకు వచ్చి క్లారిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం కూడా జరిగింది. నిన్న ఆరోగ్యశాఖ మంత్రి గారు ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి మాట్లాడి ముఖ్యమంత్రి గారు ఈరోజు బిజీగా ఉన్నారని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు సభకు ఎప్పుడు వస్తారో చెప్పమనండి. ముఖ్యమైన అంశం కాబట్టి దీనిపై సమాధానం కావాలి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇదే విషయాన్ని ప్రస్తావిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారు, మీరేమీ నోటీసు ఇవ్వలేదు. అన్నింటికి తయారవుతారు. ఎలా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నిన్న జరిగిన చర్చలో నేను కూడా పాల్గొన్నాను. సరైన పరిష్కారం రాలేదు, మంత్రి గారి సమాధానంతో మేము సంతృప్తి చెందలేదు కాబట్టి ఈరోజు కూడా అడుగుతామని చెప్పాం కదా.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారు, వీరభద్రరావు గారు ఇద్దరు నోటీస్ ఇచ్చారు కాబట్టి మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి (ఖమ్మం) : అధ్యక్షా, సభ్యులు ఆమోదించిన ఎజెండా ప్రకారమే సభ జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియంది కాదు. ఆ ఏజెండా ప్రకారం ఇప్పుడు క్వశ్చన్ అవర్ జరగాలి. నిన్నటి రోజున దీనిపై ప్రభుత్వం ఇచ్చిన సమాధానంతో సంతృప్తిచెందకపోతే మరొక ఫార్మ్‌లో రావాలి కాని, క్లోజ్ అయిన దానిని తీసుకొని మరల దాని మీదనే చర్చించాలంటే సాధ్యం కాదు. సభ్యులడిగిన దానికి ప్రభుత్వం చెప్పగలిగినంతవరకు సమాధానం చెబుతుంది. కొన్ని లాజికల్‌గా ఉంటాయి. సభ్యులు చెప్పినటువంటి దానికి

సమాధానం కావాలని ప్రొటెస్ట్ చేస్తూ, వారు ప్రభుత్వాన్ని అడగవచ్చు కాని, చెప్పాలా? వద్దా? ఎంత వరకు చెప్పవచ్చనే దాని మీద ప్రభుత్వానికి కొంత లిమిట్స్ ఉంటాయి. దయచేసి, ప్రొసీడింగ్స్ ఏవైతే ఉన్నాయో, ఎజెండా ప్రకారం సభను జరగనివ్వండి. వాళ్లు మరొక ఫార్మ్‌లో వస్తే, ఛైర్మన్ గారు దానిని అనుమతిస్తే, అప్పుడు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నిన్న మీరు చర్చకు అనుమతిస్తామన్నారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, రికార్డును స్క్రిటన్ చేయండి. మీరన్నా చేయాలి. మేమన్నా చేయాలి. నిన్న సభను వాయిదా వేసే టైంలో ఆరోగ్యమంత్రి గారు వెళ్లి ముఖ్యమంత్రి గారితో మాట్లాడారు.

MR. CHAIRMAN: Even the Minister for Industries had stated that if you can come in a different form before the House, the Government was ready to reply. You please give a notice; I will examine and take a decision.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఉన్న దానికి అలౌ చేయండి.

మిస్టర్ ఛైర్మన్ : ఏమీ లేదు. క్వశ్చన్ అవర్‌లో అంత కన్నా ఎక్కువగా టైం ఇవ్వలేము. In Question Hour, one question is meant for five or six minutes. I have given more than half an hour time to this subject considering its importance.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మీరిచ్చిన టైం గురించి మేము క్వశ్చన్ చేయడం లేదు. మీరు టైం ఇచ్చారు. మంత్రి గారు ఏమన్నారంటే ప్రభుత్వం సమాధానం చెప్పిందని అంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు ఏమి చెప్పారంటే.. You come in a different form అని కూడా చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఎన్నిసార్లు ఏ విధంగా వచ్చినా ఇంతే. మాకు సరైన సమాధానం కావాలి.

MR. CHAIRMAN: I can't settle everything at a gun point.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, అర్ధ గంట చర్చ అని నిన్న వారే చెప్పారు.

MR. CHAIRMAN: Now, Question Hour. Question No. 121 (5126) Minister for Roads & Buildings.

**<u>చెక్‌పోస్టుల వద్ద వే బ్రిడ్జిలు</u>**

ప్రశ్న నెం.5126

సర్వశ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, గుండుమల తిప్పే స్వామి, రుద్రరాజు పద్మరాజు, ఎం.ఎల్.సీలు

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ప్రభుత్వ సమగ్ర చెస్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన వేబ్రిడ్జిల సంఖ్య ఎంత?

ఆ) గత రెండు సంవత్సరాలలో వేబ్రిడ్జిల ద్వారా రాష్ట్ర ఖజానాకు జమ అయిన ఆదాయమెంత?

ఇ) ప్రభుత్వ వేబ్రిడ్జిలను ప్రయివేటు వేబ్రిడ్జిలతో సమానంగా వాటి పనితీరును మెరుగుపరచడానికి, ఆదాయంలో పెరుగుదలకు ఇటీవల ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)(గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున) :

అ) అయిదు. అయితే అవి పని చేయడం లేదు. సమగ్ర చెక్ పోస్టులన్నింటిలో రవాణ శాఖ ప్రయివేటు వేబ్రిడ్జిలను ఉపయోగిస్తున్నది.

ఆ) 2009-10 సంవత్సరంలో రూ.3.83కోట్ల ఆదాయాన్ని, 2010-11 సంవత్సరంలో 2011, జనవరి వరకు రూ.2.02 కోట్ల ఆదాయాన్ని ఆర్జించడమయింది.

ఇ) చెక్ పోస్టుల ఆధునీకరణకు ప్రభుత్వం చర్యలను ప్రారంభించింది. ఇందులో జాతీయ రహదారుల కిరువైపుల వేబ్రిడ్జిల స్థాపన కూడా చేరివుంది.

(ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం.)

డా. మసాల పద్మజ ( కర్నూలు ) : అధ్యక్షా, దీని మీద హౌస్ కమిటీనైనా వేయాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా ..

MR. CHAIRMAN: I am not allowing. You come in different form. I will examine. When the House is not in order, I am bound to adjourn the House. Please listen to me, the Minister concerned has categorically informed that if you come in a different form, the Government would give its reply.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇచ్చిన నోటీస్‌కు న్యాయం చేయండి.

SRI PUVVADA NAGESWARA RAO:: It is pending before you, Sir.

మిస్టర్ ఛైర్మన్ : అర్థ గంట చర్చకు అవకాశం ఇచ్చాను కదా.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు వస్తారో చెప్పాలి.

("బ్రాహ్మిణి స్టీల్‌పై ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ" తెలుగు దేశం సభ్యుల నుండి అంతరాయం)

MR. CHAIRMAN: When the House is not in order, I cannot run the business. Please cooperate with the Chair.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మీరు ఏమి చేస్తారనేది మీ విజ్ఞతకే వదలి వేస్తున్నాము.

(ప్రతి పక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

MR. CHIARMAN: Minister already told that the Government is ready to furnish the reply provided if you can come before this House in the form of a notice or motion as per the Rules of Procedure.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మీ నిర్ణయం ఏదైనా అమలు జరుపుతాం.

(బ్రాహ్మిణి స్టీల్‌పై ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ( తూర్పు గోదావరి ) : అధ్యక్షా, బ్యాంక్ గ్రౌండ్ మ్యూజిక్‌ను తయారు చేయించారా?

SRI PUVVADA NAGESHWARA RAO: Sir, House is not in order.

(ఆ సందర్భంలో తెలుగు దేశం సభ్యులు సర్వశ్రీ పోట్ల నాగేశ్వర్ రావు, మల్లుల లక్ష్మీనారాయణ , డా.మసాల పద్మజ గార్లు పోడియం వద్దకు వచ్చి బ్రాహ్మిణ స్టీల్‌పై అర్థగంట చర్చకు అనుమతిస్తామని చెప్పారు కాబట్టి అలో చేయాలని నినాదాలు చేయసాగారు. ఇంతకన్నా వేరే మార్గం లేదంటూ నినాదాలు చేయసాగారు)

MR. CHAIRMAN: I am not allowing anybody. Please resume your seats. It is not proper on the part of the Members to come always into the Well of the House and disturbing the proceedings. I am adjourning the House for fifteen minutes.

(The House then adjourned at 10.09 a.m. for fifteen minutes)

ఉ.10.50

(స్వల్ప విరామానంతరం సభ గం.10.52 ని.లకు ప్రారంభమయింది.)
(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః న్యాయసమ్మతంగా మాకు ఇచ్చిన హామీని అమలు జరపమని కోరుతున్నాము సార్.

శ్రీ దాడి వీరభద్రరావుః ముఖ్యమంత్రిగారిని సభకు రమ్మనండి సార్, ఈ సమస్యకు ఒక పరిష్కారం దొరుకుతుంది.

MR. CHAIRMAN: The Senior Ministers are in the august House. Why the Hon'ble Chief Minister is required? The Senior Ministers are competent to clarify the questions. Moreover, they are dealing with the respective subjects. Now, the Minister for Revenue.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ( కల్యాణదుర్గం ) ః అధ్యక్షా, బ్రాహ్మణి స్టీల్స్‌కు సంబంధించి మొన్నటి రోజు ఒక ప్రశ్నకు నేను శాసన మండలిలో సమాధానం చెప్పాను. నిన్నటిరోజు డా. జె. గీతారెడ్డి గారు ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. నేను బ్రాహ్మణి స్టీల్స్ ల్యాండ్‌కు సంబంధించి కలెక్టరు దగ్గర నుండి, ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రటరీనుండి వచ్చిన సమాచారాన్ని ఇక్కడ షేర్ చేసుకున్నాను. Time and again కంపెనీ వారు ల్యాండ్ ప్లెడ్జ్ చేసి డబ్బును బ్యాంకు నుండి తెచ్చుకున్నారని ప్రశ్న రాగా, అందుకు నేను అప్పుడు నా దగ్గర ఉన్న సమాచారం మేరకు 'లేదు, అటువంటిది వారు తీసుకోలేదని' రికార్డు పరంగా చెప్పడం జరిగింది. అదే విధంగా నిన్న గీతారెడ్డి గారు కూడా ఇదే విషయాన్ని reiterate చేసి చెప్పడం జరిగింది. మేము మళ్లీ వెరిఫై చేసుకున్నాము. అయితే కౌన్సిల్ నుండి వచ్చిన ప్రశ్నల ఆధారంగా కలెక్టరు కంపెనీకి లెటర్ వ్రాస్తే అందుకు కంపెనీ వారు ఏ బ్యాంకు నుండి భూమిని ప్లెడ్జ్ పెట్టి అప్పు తీసుకోలేదని వ్రాతపూర్వకంగా సమాధానం వారు కలెక్టరుకు ఇవ్వడం, అదే సమాచారాన్ని ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ కూడా మాకు ఇవ్వడం జరిగింది. అదే మేము ఇక్కడ చెప్పడం జరిగింది. అయితే, మళ్లీ వెరిఫై చేసిన తరువాత ఆ ల్యాండ్‌ను ప్లెడ్జ్ చేసి అప్పు తెచ్చుకొన్నట్లు ఇవాళ మా అధికారులకు సమాచారం ఉంది. దానికి సంబంధించి నేను, గీతారెడ్డిగారు సభలో మా అధికారులకు వచ్చిన రాంగ్ ఇన్‌ఫర్మేషన్‌ను ఇక్కడ ఇవ్వడం జరిగింది. ఆ సమాచారం ఇచ్చినందుకు we are sorry about that. ఇటువంటి సమాచారం ఇచ్చిన అధికారులపైన చట్టరీత్యా చర్యలు తీసుకోమని చెప్పడం కూడా జరిగింది. ఆ సమాచారాన్ని నేను కరక్ట్ చేస్తున్నాను. రాంగ్ ఇన్ఫర్మేషన్ ఇచ్చినందుకు సభ్యులు దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) ః అధ్యక్షా, దీనిని మేము authentic గానే చెప్పడం జరిగింది. ఏదేమైనా మంత్రిగారు కూడా రాంగ్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చామని క్లారిఫికేషన్ ఇవ్వడం, దీనిని అంగీకరించినందుకు మా అభినందనలు తెలియజేస్తున్నాను. నిన్న కూడా మేము ఇది Breach of Privilege అవుతుంది, సభను తప్పుదోవ పట్టించినట్లు అవుతుందని, నోటీసు కూడా ఇద్దామనుకున్నాము. అయితే, మాకు మినిస్టర్ల మీద ఉన్న గౌరవంతో మేము ఆగాము. ఏదేమైనా ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ విధంగా చెప్పినందుకు సంతోషమే.

మరో విషయం ఏమంటే – ప్రభుత్వం ఇవ్వవలసిన సమాధానం ప్రభుత్వం ఇచ్చినట్లు ఉండాలి. గత యాభై సంవత్సరాలలో ఇటువంటి సమాధానం మేము చూడలేదు. బ్రాహ్మణి మేనేజ్‌మెంట్ వారు ఇలా అన్నారు, అలా అన్నారు అని సమాధానంలో ఉన్నది. ప్రభుత్వం బ్రాహ్మణి స్టీల్స్‌కి ఏజెంటు, ప్రతినిధి కాదు. వాళ్ల తరఫున మాట్లాడవవలసిన అవసరం లేదు. ప్రభుత్వం on its own information సేకరించి ప్రభుత్వ తరఫున సమాధానం ఇవ్వాలి తప్ప ఎవరికో ప్రతినిధిలాగా సమాధానాలు ఉండకూడదు. ప్రభుత్వం ఒక మీడియేటర్‌లాగా వ్యవహరించకూడదు. అందుకని నిన్న మేము అందరమూ హర్ట్ కావడం జరిగింది. అధ్యక్షా, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ప్రభుత్వం ప్రైవేటు సంస్థల ఏజెంట్‌లాగా మారి సభకు ఇటువంటి సమాధానాలు ఇచ్చే సాంప్రదాయం మంచిది కాదు. అటువంటివి రిపీట్ కాకుండా చూడాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా MoU రద్దు అయిపోయింది. వాటి మీద చర్యలు తీసుకోవాలి. రూ.1250కోట్ల రూపాయలు లాభం సంపాదించామని ఆయన స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఇంతవరకూ రూ. 1250కోట్లు రూపాయలు లాభం వచ్చాయని బ్యాలెన్స్‌షీట్ చూపించడం జరిగింది. అంటే ఇందులో వారు సొంతంగా పెట్టిన పెట్టుబడి ఏమీ లేదు. అదే కాకుండా రూ. 350కోట్లు యాక్సిస్ బ్యాంకు లోన్ మంజూరు చేస్తూ, గతంలో వివిధ బ్యాంకుల నుండి, వివిధ ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ల నుండి తీసుకొన్న అప్పులను తీర్చడం కోసం ఈ లోన్ ఇస్తున్నట్లు వ్రాయడం జరిగింది. అంతకు ముందు వివిధ బ్యాంకుల నుండి, వివిధ ఆర్థిక సంస్థల నుండి లోన్ తీసుకున్నట్లు యాక్సిస్ బ్యాంకు రిపోర్టు ఇచ్చింది. దానిమీద కూడా ప్రభుత్వం ఎగ్జామిన్ చేయించాలి. ఆ లోన్లు, ఇవి కలిపితే మల్టిప్లై అవుతాయి. అంతకు ముందు తీసుకున్న లోన్లు ఎంత? అనేటువంటి వాటిపై వివరంగా ఎగ్జామిన్ చేయించాలని కోరుతున్నాను.

ఉ. 11.00

బ్రాహ్మణీ స్టీల్సుకు సంబంధించి ఎంఓయూ లాప్స్ అయిపోయి రెండు సంవత్సరాలు అయింది. ఎం.ఓ.యూలో ఉన్న అగ్రిమెంట్ ప్రకారం ఫస్ట్ ఫేజ్‌లోవి ఏవీ అమలు చేయలేదు, సెకండ్ ఫేజ్ కూడా 2011కల్లా పూర్తి అవవలసిన అవసరం ఉంది. ఇక ఫస్ట్ ఫేజే అవనప్పుడు సెకండ్ ఫేజ్ తాలూకు ప్రసక్తి ఏం ఉంటుంది సార్? ప్రస్తుతం అతను స్వంతంగా ఒక్క రూపాయి కూడా పెట్టుబడి పెట్టలేదు. సుమారు ఆ లాండుకు రూ.27కోట్లు పెట్టుబడి పెట్టారు. ఆ రూ.27కోట్లు పెట్టుబడి పెట్టి, రూ.1250 కోట్లు అఫీషియల్‌గా తాను సంపాదించానని, అదే డబ్బును పెట్టుబడి పెట్టానని చెప్పాడు. He has no investment of his own. ఆయన చేసుకున్న ఎంఓయూలో ఓన్ ఇన్వెస్ట్‌మెంట్ చేస్తానని ఉంది సార్. రెండవది క్యాపిటివ్ మైనింగ్. ఇండస్ట్రీ కోసమని 110 హెక్టార్ల భూమిని క్యాపిటివ్ మైనింగ్‌గా తీసుకోవడం జరిగింది.

శ్రీ ధర్మాన ప్రసాద రావు ( శ్రీకాకుళం ) : మిగతా విషయాలు రెవెన్యూ మినిస్టరు గారు సమాధానం చెపుతారు. ఒక విషయానికి సంబంధించి తప్పుడు సమాచారం బయటకు వెళ్ళింది అనుకుంటున్నాము, ప్రభుత్వం గానీ, మంత్రిగారు గానీ తప్పుడు సమాచారం ఇచ్చారని అన్నారు, దాని మీద కొద్దిగా క్లారిటీ బయటకు రావాలి. ఒక ఇండస్ట్రీకి సంబంధించి ప్రభుత్వం భూమిని ఇచ్చినప్పుడు, వారు పర్మిషన్‌కు వస్తే, ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చి తప్పుడు సమాచారం ఇస్తే, అది తప్పుడు సమాచారం ఇచ్చినట్లుగా అవుతుంది. అసలు పర్మిషన్ తీసుకోవలసిన అవసరమే ఇండస్ట్రీకి లేకుండా లోన్ పుచ్చుకున్నప్పుడు, సంబంధిత జిల్లా కలెక్టరు, లేకపోతే పరిశ్రమల శాఖ, రెవెన్యూ శాఖలు ఎవరైనా ప్రభుత్వం తరఫున ఇన్ఫర్మేషన్‌ను ఆ పరిశ్రమకు

సంబంధించి అడిగినప్పుడు, వారు లోను తీసుకున్నామని ఇచ్చిన సమాచారాన్ని కనుక దాచిపెడితే, అది మంత్రి తరఫు నుంచి, ప్రభుత్వం తరఫు నుంచి తప్పు సమాచారం అవుతుంది. ఆ రెండూ ఈ కేసులో లేవు. ఒకటి, ఆ ఇండస్ట్రీని అడిగినప్పుడు లోన్ తీసుకోలేదన్న సమాచారం కలెక్టరుకు ఇచ్చారు, ఆ సమాచారమే ప్రభుత్వానికి కమ్యూనికేట్ అయింది, అదే చెప్పడం జరిగింది. రెండవది, ఈ కేసులో భూమి మీద అప్పు తీసుకోవడానికి పర్మిషన్ ఇవ్వలేదు, ఇచ్చి, తరువాత అబద్ధం చెప్పే సందర్భం కూడా లేదు. నేను ఆ డీటైల్స్‌లోకి పోవడం లేదు, మంత్రి గారు కానీ, కలెక్టరు గానీ తప్పుడు సమాచారం ఇచ్చారన్నది కరెక్టు కాదు. ప్రభుత్వం చాలా Aఅముందడుగు వేసి, ఈ పరిస్థితులలో కమ్యూనికేట్ అయిందని క్లారిఫై చేశారు. కాబట్టి, ప్రభుత్వం ఇన్‌టెన్షన్‌గా, మంత్రి ఇన్‌టెన్షనల్‌గా చెప్పారన్నది సమంజసం కాదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి( గుంటూరు ) ః పిల్లి – మార్జాలం కథ లాగా ఉన్నది.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః సార్, పెద్దలు దాడి వీరభద్రరావు గారు ప్రభుత్వం వకాల్తా పుచ్చుకుని, ఏదో ఒక కంపెనీకి అనుగుణంగా, ప్రతినిధిగా మాట్లాడిందన్నారు, అది కరెక్టు కాదు. I don’t think, అది మీరు ఏ ఉద్దేశ్యంతో అన్నారో నాకు తెలియదు, నేను కానీ, గీతారెడ్డి గారికి అటువంటి అవసరం లేదు, ఆ ఉద్దేశ్యాలు కూడా లేవు, దీనిగురించి ఏమీ అనుకోవలసిన అవసరం లేదు. ఎందుకంటే, ఒక రికార్డు సెక్రేట్ చేయవలసిన అవసరం వచ్చింది కాబట్టి, నేను అది చెప్పాను. కాబట్టి, ఏ విధంగా ఆ ఇన్ఫర్మేషన్ సభలో ఒక రాంగ్ ఇన్ఫర్మేషన్ వచ్చింది, కలెక్టరు, ప్రిన్సిపల్ సెక్రటరీ – ఇండస్ట్రీస్‌కు ఇవ్వడం, మళ్ళీ దానిని వెరిఫై చేసుకోవడం, నేను దానిని ఎంత అమౌంట్, ఏమైంది మొదలైన వివరాలకు సంబంధించి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. మొత్తం థరోగా వెరిఫై చేసి, ఆ రాంగ్ ఇన్ఫర్మేషన్‌ను ఎందుకు ఇచ్చారు, వాటి మీద చర్యలు కూడా తీసుకోవలసిందిగా మేము అధికారులకు చెప్పడం జరిగింది. దయచేసి దీనిని క్లోజ్ చేసి, క్వశ్చన్ అవర్‌ను తీసుకోండి, ఇంకా దీనికి సంబంధించి ఏమైనా ఉంటే, మళ్ళీ వేరే రకంగా రండి, మళ్ళీ దానినే లాగడం, ఎందుకంటే, ఈ పరిస్థితి వచ్చినప్పుడు ప్రభుత్వం హుందాగా చెప్పే ప్రయత్నమే చేశాము కానీ, ఈ డిస్కషన్‌ను ప్రొలాంగ్ చేసి, ఇంకొకటి కాదు. అంతేకాదు, ధర్మాన ప్రసాదరావు గారు ఒక విషయం క్లియర్‌గా చెప్పారు, 2002వ సంవత్సరంలోనే ఒక జీవో కూడా ఆనాడు ప్రభుత్వం ఇచ్చిందేమిటంటే, ఏదైనా పరిశ్రమను నెలకొల్పడానికి భూములు ఎవరికైనా ఇచ్చినా కూడా, ఆ భూమిని ప్లెడ్జి చేసి, లోనుతీసుకోవడానికి వెసులుబాటు కల్పించింది ఆ సంవత్సరంలోనే. నేనేమంటున్నానంటే, వాళ్ళ లోన్ తీసుకోవడం తప్పా, ఒప్పా అన్న అంశం కాదు ఇక్కడ, వాళ్ళు తీసుకున్నారా అని గౌరవ సభ్యులు అడిగినప్పుడు తీసుకోలేదని మా దగ్గర ఉన్నటువంటి ఇన్ఫర్మేషన్‌ను ఇచ్చాము. అది కరెక్టు కాదు, వాళ్ళు తీసుకున్నారని తరువాత తెలిసింది, దాని మీద చర్య తీసుకోమని, అదే విషయం చెప్పాను సార్. వాళ్ళను తీసుకోమని మేము పర్మిషన్ ఇవ్వలేదు, వాళ్ళు ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌ను మా అధికారులు ఇవ్వడం జరిగింది, మళ్ళీ రెక్టిఫై అయిన దానిని కూడా ఇస్తే, you should appreciate. అది మినహాయిస్తే, ప్రభుత్వానికి ఏ ఉద్దేశ్యం కూడా లేదు. ఇంకొక విషయం ఏమిటంటే, నిన్నటిరోజే ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో చాలా స్పష్టంగా చెప్పారు, ఈ ప్రభుత్వ భూముల కేటాయింపులు కానీ, లేక మిగిలిన రైతులకు సంబంధించిన ఈ భూములలో పరిశ్రమలకు, సెజ్‌లకు మరొక దానికి ఇచ్చేదానిలో కానీ, ఒక సైంటిఫిక్ అప్రోచ్‌తో మేము స్టడీ చేస్తున్నాము. అది స్టడీ చేసి త్వరలోనే ఒక పాలసీతో వస్తున్నాము, ఎందుకంటే ఒక వృద్ధాశ్రమానికి సంబంధించి సుమారు 24 సెంట్ల భూమిని, మరొక వృద్ధాశ్రమానికి సంబంధించి 10 ఎకరాల భూమిని, ఒకే రకమైన ఫ్యాక్టరీకి 100 ఎకరాలు, మరొకటి అదే రకమైన, అదే కెపాసిటీ ఉన్న ఫ్యాక్టరీకి 500 ఎకరాల భూమిని, ఈ విధంగా కాకుండా, దీనిని సైంటిఫిక్‌గా స్టడీ చేసి, ఒక హేతుబద్ధమైన విధానంతో,

పాలసీతో రాబోతున్నామని చెప్పారు. దీనికి సంబంధించి 14వ తేదీన అందరు ప్రిన్సిపల్ సెక్రటరీలను, ఆఫీసర్లను కూడా పిలవడం జరిగింది, దాని మీద మేము రెవ్యూ చేస్తున్నాము. ఫైనల్‌గా ముఖ్యమంత్రిగారితో కాబినెట్‌లో మేము కూర్చుని, తప్పకుండా ఈ భూముల కేటాయింపులలో ఒక మేలైన విధానంతో వస్తాము. సమయం వచ్చినప్పుడు సభ్యుల సలహాలు, సూచనలు కూడా తీసుకుంటాము. నా రిక్వెస్ట్ ఏమిటంటే, next question hourకి వెళ్ళవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్ ....

MR. CHAIRMAN : No, discussion. మీరు డిస్కషన్ అంటే...

(శ్రీ జూపూడి ప్రభాకర్ వైపు నుంచి అంతరాయం)

MR. CHAIRMAN : Mr. Prabhakar Rao garu, I am not allowing....

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ( ఖమ్మం ) : సార్, ఈ ఎం.ఓ.యూ.లో వైలేషన్ ఉంది.

MR. CHAIRMAN : No, violation...

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్ ): సార్, ఇంకొక వాయిస్ చెప్పడానికి అవకాశం లేదా, ఇక్కడ రెండవ గొంతు వినిపించడానికి అవకాశం లేదా? మొత్తం గొంతును మూసేస్తారా? ఎలా మూసేస్తారు సార్?

మిస్టర్ ఛైర్మన్ : ఇది క్వశ్చన్ అవర్.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : ఈ సభ ఉండేదే చర్చించడానికి.

MR. CHAIRMAN: That is why, I am not allowing further discussions on this. The Minister came only for clarification in connection with the records, that too, as discussed in the Chambers. That's all. That is over now.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్ మంత్రిగారు చెప్పిన విషయంలో ....

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, దయచేసి నేను మీ ద్వారా కోరేదేమిటంటే...

మిస్టర్ ఛైర్మన్ : మళ్లా మీరు, వాళ్లు డిస్కషన్ అయిపోతుంది...

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అడగనివ్వండి సార్, పోస్టుపోన్ చేసుకుని, అడ్జర్న్ చేసుకుని వెళ్ళిపోయేటప్పుడు విషయాలను చర్చించకపోతే, ఈ సభ ఎందుకు సార్ .... Ministersని substantiate చేస్తే...

మిస్టర్ ఛైర్మన్ : ఇద్దరు మినిష్టర్లు మాట్లాడారు...

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర రావు : సార్, ఇందులో ఒక అంశం చెప్పదలచుకున్నాను.

MR. CHAIRMAN : Prabhakar Rao garu, I am not allowing. మినిష్టర్ల గురించి అన్ని సైడ్లు ఎందుకు, you are only asking the second side. All the sides are discussed…. Point is this, now, no discussion….

(అంతరాయం)

శ్రీ జి. తిప్పేస్వామి (అనంతపూర్) : అధ్యక్షా, మా క్వశ్చన్స్ అన్నీ పోతున్నాయి, ఎంతో కష్టపడితే లాటరీలో మా క్వశ్చన్ వచ్చింది. మా క్వశ్చన్లు రావడమే కష్టమయిపోతోంది, వచ్చినవి కూడా ఇలా చేస్తే ఎలా, దయచేసి మా క్వశ్చన్లను తీసుకోండి.

అశ్రీ పోట్ల నాగేశ్వరరావు : సార్, మా హక్కులను కాపాడండి.

మిస్టర్ ఛైర్మన్ : ముందు ప్రొసీజర్‌ను కాపాడాలి. I am telling this side and that side also….I am not allowing any discussion on this. As agreed, I have allowed for clarification……Again discussion on this is not required.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, మంత్రిగారు మా మీద ఆరోపణలు చేశారు, మేము సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. 2002వ సంవత్సరం గురించి మాట్లాడారు,

MR. CHAIRMAN : He has only asked for clarification.

శ్రీ దాడి వీరభద్ర రావు : సార్, ఈ లాండ్ ఇచ్చింది, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో లాండ్ ఇచ్చారు కానీ, అంతకు ముందు 2002లో ఇచ్చింది కాదు. 10 వేల ఎకరాల భూమిని కూడా ఆయన ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇచ్చిందే. అంతేకాదు, ఇప్పుడు మంత్రిగారు చెప్పినప్పుడు నన్నపనేని రాజకుమారి గారు అన్నప్పుడు పిల్లి కాదు – మార్జాలం అన్నారు. అంతే, తేడా ఏం లేదు, రెవెన్యూ మినిష్టర్ గారు పొరపాటైందని అంగీకరించారు. కానీ, అది పొరపాటు కాదు, తప్పే అని ప్రసాదరావుగారు చెపుతున్నారు.

(అంతరాయం)

MR. CHAIRMAN: On this there is no discussion, unless I fix item for this….No discussions today….

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, ఎంఓయూ రద్దు అయిపోయింది, ఆ లాండ్ స్వాధీనం చేసుకుంటారా, లేదా? మొత్తం సుమారుగా రూ.10వేల కోట్ల డబ్బును అతను స్వాహా చేశాడు. క్యాపిటివ్ మైనింగ్ అని పేరు చెప్పి ఆ లాండు తీసుకున్నారు? సార్, ఆ డబ్బును రికవరీ చేస్తారా, లేదా? ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బును రికవరీ ఝుగియాలి.

(అంతరాయం)

MR. CHAIRMAN: He only said, he has corrected the records on verification of the facts.

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, మీరు ఇలా చేస్తే, ఏ రోజూ సభను జరగనివ్వం, నిరవధికంగా వాయిదా పడేలా చేస్తాం. మమ్మల్ని సస్పెండ్ చేసినా...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, మా నోరు మూసేస్తారేమిటి. ఏం సార్, రౌడీయిజం చేస్తారా...

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, కాంగ్రెస్ వాళ్లు అంతా గాలి జనార్ధన్ రెడ్డికి బానిసలు అయిపోయారు...

(అంతరాయం)

11.10 a.m.

---INTERRUPTIONS---

MR. CHAIRMAN: Today no discussion on this….. Otherwise, I will be bound to adjourn the House and then, I will adjourn the House for tomorrow only.

(Members from Telugu Desam Party came near the well)

----INTERRUPTIONS---

MR. CHAIRMAN: Now the House is adjourned to meet again at 10.00 A.M. on 11.03.2011.

(The House then adjourned at 11.11 A.M. to meet again on Friday, 11.03.2011)